## ప్రభుత్వ పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఈ.ఓ



**దశ నడిగూడెం :** మండల కేంద్రం లోని కెజీవిబి పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు మండలం లోని బృందవన పురం, గోపాలపురం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లను జిల్లా విద్యాధికారి అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల కు నాణ్యమైన విద్యా, భోజనం అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కు ప్రత్యేక క్లాస్ లు నిర్వహించాలన్నారు. పాఠశాల లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అంతకు ముందు కేజీబీవీ పాఠశాలలో హాస్టల్ గదులను పరిశీలించారు.బృందావనపురంలోని భవిత సెంటర్ ను సందర్శించారు. అనంతరం మండల విద్యావనాల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని పాఠశాల లకు రిపోర్ట్స్ పంపి సకాలంలో సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు.ఆయన వెంట మండల విద్యాధికారి ఉపేందర్ రావు,సిఆర్పిలు రామారావు, గోవర్ధన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ రెడ్డి, మెసెంజర్ అంజన్ లు ఉన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అలివేలి రాజు నియామకం



**దశ, ఓయూ:** ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజు మరొక్క సారి స్టేట్ జాయింట్ సెక్రటరీ గా నియమించారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై,విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు.తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

## నడిగూడెం మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులు గా నారాయణ



**దశ, నడిగూడెం:** మండలం లోని గ్రామపంచాయతీ ల కార్యదర్శుల ఎన్నిక మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీఓ విజయ కుమారి ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో మండల సెక్రటరీ ల అధ్యక్షుడి గా ఈర్ల నారాయణ రెడ్డి బృందావనపురం సెక్రటరీ, గౌర వ అధ్యక్షులుగా మహ్మద్ అన్వర్ పాషా కరివిరాల సెక్రటరీ, ఉపాధ్యక్షులుగా ఉమారాణి నడిగూడెం సెక్రటరీ,ప్రధాన కార్యదర్శి గా వెంపటి శోభన్ బాబు ఈ కే పేట్ సెక్రటరీ,ట్రెజరరీ గా రాంపల్లి సతీష్ కుమార్ సిరిపురం సెక్రటరీ,మీడియా కన్వీనర్ గా రణబోతు మల్లారెడ్డి వల్లాపురం సెక్రటరీ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధాన సమస్య లను త్వరితగతిన ప్రజాప్రతినిధులతో కలిసి పరిష్కరించి ప్రజల మన్న నలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామపంచాయతీ ల సెక్రటరీ లు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక



**దశ, నడిగూడెం :** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక శాస్త్రం(టీజీటీ) ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అంబటి సాయమ్మ సావిత్రిబాయిపూలేఅవార్డుకుఎంపికయ్యారు.దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు సావిత్రిబాయి పూలే అవార్డులకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా సాయమ్మ జిల్లా స్థాయిలో పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 8న సూర్యాపేటలో నిర్వహించే అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమె జిల్లా అధికారుల నుండి అవార్డును స్వీకరించనున్నారు. అవార్డుకు ఎంపికైన సాయమ్మను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

## మేడారం జాతరలో ప్రత్యేక అధికారులు

**దశ, ములుగు :** మేడారం మహా జాతరలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ నెల 10వ తేదీన మేడారంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. మేడారం జాతర సందర్భంగా మిషన్ భగీరథ సిబ్బంది తరపున ఈఎన్సీ కృపాకర్ రెడ్డికి మంత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు. కాగా ప్రతి ఒక్కరూ మేడారం జాతరకు రావాలని మంత్రి సీతక్క ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తుల సౌకర్యాల ఏర్పాటు కోసం అభివృద్ధి పనులు గాను 250 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, ఆయా పనులు ముగింపు దశలో ఉన్నాయని వివరించారు. ఈనెల 28 న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపైకి రానున్నారని, 29 న చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లి గద్దెలపైకి చేరుకుంటారని అన్నారు. 30 వ తేదీన భక్తుల మొక్కుల చెల్లింపు కోసం అవకాశం ఉంటుందని, 31 వ తేదీన సాయంత్రం అమ్మవార్లను తిరిగి వన ప్రవేశంతో మేడారం జాతర ముగింపు జరుగుతుందని సీతక్క తెలిపారు.

# లక్ష్యంతో చదవండి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**దశ సంగారెడ్డి:** విద్యార్థులు లక్ష్యంతో, ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు. మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టికెట్లు వచ్చాయా, పరీక్షా కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు.ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏ పరీక్షలు రాయాలను కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు.మీ కెరియర్ మొత్తం ఇంటర్ చదువు తోనే నిర్ణయమవుతుంది. క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంత మవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హితవు చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## అమృతమూర్తి ఇర్ల శాంతమ్మకు అశ్రునివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**దశ, కోదాడ :** కోదాడ మండల పరిధిలో గల గుడిబండ గ్రామం కు చెందిన ఇర్ల చిన్న పుల్లారెడ్డి మాతృ మూర్తి అయిన ఇర్ల శాంతమ్మ మరణం వారి కుటుంబ సభ్యులు కు అమ్మ లేని లోటు బాధాకరం, ప్రపంచంలో తీయనైనా పదం అమ్మ, చెరగని చిరునవ్వుతో హుందాతనంతో మానవత్వం మంచితనంతో ప్రేమతో మమ్ములను అలరించి విద్యను విలువలను విజ్ఞానాన్ని నేర్పి మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన భూమిక మా అమ్మ శాంతమ్మ మీ మధుర స్మృతులు అపూర్వ ప్రేమాభిమానాలు ఎన్ని జన్మలైనా మా హృదయాలలో పదిలంగా ఉంటాయి మీ మరణం మాకు తీరని లోటు మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ బాధ తప్ప హృదయాలతో మీ కుటుంబ సభ్యులు,ఇర్ల శాంతమ్మ దశ దిన కర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి , కోదాడ మాజీ PACS చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి , కుక్కడపు నాగరాజు , పులి వెంకటేశ్వర్లు రిటైర్డ్(SI) ఇర్ల నరోత్తమ్ రెడ్డి , జానకిరెడ్డి టీచర్ (పెద్దకాపు), మరియు పెద్ద పుల్లా రెడ్డి వీర రెడ్డి . సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో అమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, శ్రద్ధాంజలి ఘటించారు.



## యువత క్రీడల్లో రాణించాలి

❖ *హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్*

**దశ ఎల్లారెడ్డిపేట :** యువత క్రీడల్లో రాణించాలని హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ అన్నారు. గ్రామంలో క్రికెట్ ఆడే యువకులకు,వాలీబాల్ ఆడే యువకులకు క్రికెట్,వాలీబాల్ కిట్ లను అందించారు.ఈ సందర్భంగా చిర్రం నాగరాజు యాదవ్ మట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని రాష్టస్థాయి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ముందు వరసలో ఉండాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్,కార్యదర్శి రమేష్,వార్డు మెంబర్ బొల్లు రాజు,నితీష్,గుర్క పర్శరాములు, శ్రీను,దేవయ్య,రాకేష్,రాజయ్య, శంకర్,మహేష్,ఎల్లం,నరేష్,రాజిరెడ్డి,గంగాధర్,యాదిరెడ్డి,అజయ్, మనోజ్ తధితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతోనే గుర్తింపు

❖ *కొత్తగూడెం డి.ఎస్.పి రహమాన్*

❖ *ప్రతి ఒక్కరు సేవ గుణం అలవర్చుకోవాలి*

❖ *రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్*

❖ *నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ*



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి రహమాన్ చేతుల మీదుగా నూతన సంవత్సర 2006 "సమాచార హక్కు సంరక్షణ చట్టం2005" క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ ప్రతి మనిషి సేవకులం అలవర్చుకోవాలన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల అభిమానం చురగొనాలని పేర్కొన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పనుల్లో పారదర్శకతకు ఈ చట్టం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. సామాన్య పౌరులకు చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం2005 నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందించేలా అధికారులు బాధ్యత వహించాలని కోరారు.పారదర్శక పాలన కోసం తమ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజ్ గౌడ్, ఎస్.కే. పాష, చింతల చెరువు గిరోషం, గోపాల్ రావు తదితరులతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, సమాచార హక్కు సంరక్షణ చట్టం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జూరాల నుంచి మార్చకపోతే

# పాలమూరు రాతమారదు



**దశ, నార్లాపూర్:** జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ చెప్పినట్టు జూరాల వద్ద సోర్స్ తీసుకుంటే ప్రాజెక్టులు పడావ్ పడటం ఖాయమని ఆరోపించారు. మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని, ఇంకా 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని ఆయన తెలిపారు. దాదాపు పూర్తియిన పథకాన్ని ఆపి ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు.

జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. అక్కడ ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు.

జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని మండిపడ్డారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు.

తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని గుర్తుచేశారు. భీమా ప్రాజెక్టును యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని చెప్పారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు.